# ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న ఎమ్మెల్యే 'పల్లా'

## కొన్నె గ్రామానికి ఆట వస్తువులు, ఓపెన్‌జిమ్ సామగ్రి అందజేత


కొన్నెలో ఆడుకుంటున్న చిన్నారులు

బచ్చన్నపేట, డిసెంబర్ 9 : ఎన్నికల ముందు ఇచ్చిన హామీని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. కొన్నె గ్రామంలో ఎన్ని కల ప్రచారంలో పాల్గొన్న పల్లాకు గ్రామస్తులు తమ గ్రామానికి యువకుల కోసం ఓపెన్‌జిమ్, వి ద్యార్థులు ఆడుకోవడానికి క్రీడా సామగ్రి కావా లని అడిగారు. గెలు వగానే సొంత డబ్బు లతో అందిస్తానని ఇచ్చిన హామీ మేరకు గ్రామానికి కావా ల్సిన రూ.3లక్షల విలువగల ఓపెన్‌జి మ్‌తోపాటు ఆట వస్తువులు అందిం చారు. వాటిని శని వారం స్థానిక పాఠశాలలో బిగించారు. దీంతో గ్రామస్తులు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రె డ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన హామీ నిలబె ట్టుకున్న పల్లాకు రుణపడి ఉంటామని పీఏసీఎస్ డైరెక్టర్ వేముల లక్ష్మణ్‌గౌడ్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పురపు సిద్దిరెడ్డి తెలిపారు.

# 'మహాలక్ష్మి'తో మహిళలకెంతో మేలు

## ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు


బచ్చన్నపేటలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేట, డిసెంబర్ 9 : కాంగ్రెస్ ప్రభు త్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఎంతో మేలని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సీఎం కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలో భాగంగా ఈ హామీని అమలు చేశారని అన్నారు. ఏఐసీసీ నేత సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకుని కేక్‌కట్ చేసిన అనం తరం ఈ పథకంను బచ్చన్నపేటలో ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయ కులు నల్లగోని బాలకిషన్‌గౌడ్, నిడిగొండ శ్రీని వాస్, ఆల్వాల ఎల్లయ్య, కోడూరి మహాత్మాచారి, జంగిటి నరేశ్, ఎండీ మసూద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు.

కార్యక్రమంలో నాయకులు దిడ్డిగ రమేశ్, జ్యోతి భాస్కర్, ఉమాపతి, బుచ్చిరాజు, రమేశ్, శ్రీనివాస్, వేణువందన, మంజు ల, నారాయణ రెడ్డి, గౌస్, చెరుకూరి శ్రీనివాస్, రాము, బాల రాజు, యాదగిరి, బాల్‌రెడ్డి, కనుక య్య, యూసుఫ్, గొల్లపల్లి ఆంజనేయులుగౌడ్, మహి పాల్‌రెడ్డి, క్రాంతికుమార్, బుచ్చిరెడ్డి, ఎల్లారెడ్డి, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, యాదగిరి, అయి లమల్లు, సంజీవరెడ్డి, కిష్టయ్య, జంపయ్య, మల్లా రెడ్డి, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాజమౌళి, కరు ణాకర్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేగా యశస్వినీరెడ్డి

# ప్రమాణ స్వీకారం

దేవరుప్పుల, డిసెంబర్ 9 : పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలిగా మామిండ్ల యశస్వినీరెడ్డి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. పాలకుర్తి ఎ మ్మెల్యేగా అతిచిన్న వయస్కురాలు యశస్వినీరెడ్డి. బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎర్ర బెల్లి దయాకర్‌రావుపై 47వేల పైచిలుకు మెజార్టీతో గెలుపొందారు. యశస్వి నీరెడ్డి బీటెక్ పూర్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ప్రప్రథమంగా ఆ మె ఆదివారం పాలకుర్తి గడ్డపై అడుగిడుతున్నారు. ఆమెకు ఘనస్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తమవుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గీసుగొండ, డిసెంబర్ 9: కారు, ట్రాక్టర్ ఎదురెదురుగా ఢీకొనగా ముగ్గు రికి గాయాలైన ఘటన శనివారం ఎస్ఎస్ గార్డెన్ శివారులోని వరంగల్–న ర్సంపేట ప్రధాన రహదారిపై జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. నర్సం పేట నుంచి వరంగల్ వైపు వెళ్తున్న ట్రాక్టర్ ఎదురుగా వస్తున్న కారును ఢీకొట్టి బోల్తా పడింది. డ్రైవర్ వినోద్‌కుమార్‌కు తీవ్ర గాయాలు, కారులో ఉన్న ఇద్దరు మహిళలు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు వారిని 108 వాహ నంలో వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు.

# వైభవంగా వెంకన్న వార కల్యాణం


స్వామివారి కల్యాణం జరుపుతున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

చిల్పూరు, డిసెంబర్ 9 : మండల కేంద్రం లోని శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వార కల్యాణం శనివారం ఆలయంలో ఘనంగా జరిగింది. అర్చకులు ఉత్సవమూర్తులను అ లంకరించి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వారి వారకల్యా ణాన్ని ఘనంగా నిర్వహించారు. హైదరాబా ద్‌కు చెందిన దాతలు చాగంటి రామకృష్ణ, కృ ష్ణవేణి, రక్షా, శరణ్యల ఆ ధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దంపతు లు పొట్లపల్లి శ్రీధర్‌రావు కిరణ్మయి దంపతులు, ఈవో బీ లక్ష్మీప్రసన్న, ఆలయ శాశ్వత దాత, దేవస్థానం మాజీ డైరెక్టర్ సంగోజు లక్ష్మీమోహన్ దంపతులు, సొసైటీ వైస్‌చైర్మన్ చిర్ర నాగరాజు, మార్కెట్ డైరెక్టర్ చల్లారపు శ్యామ్‌సుందర్‌రెడ్డి, దేవస్థానం డైరె క్టర్ కుంచాల సంపత్‌రాజ్, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగా చార్యులు, కృష్ణమాచార్యులు, సిబ్బంది రమే శ్, వీరన్న, విశాల్, రాజశేఖర్, మహేశ్, మల్లి కార్జున్, లక్ష్మి భక్తులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య పరామర్శ

లింగాలఘనపురం, డిసెంబర్ 9 : మండల కేంద్రానికి చెందిన బెజ్జం చిన్న ఎల్లయ్య శనివారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తాటికొండ రాజయ్య శనివారం పరామర్శించారు. ఎల్లయ్య మృతదేహంపై పూలమాల వేసినివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయన వెంట బీఆర్‌ఎస్ గ్రామ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.


ఎల్లయ్య మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య



సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ బారి

# పిల్లలు లక్ష్యం దిశగా పయనించాలి

## ఆడపిల్లలు ధైర్య సాహసాలు కలిగి ఉండాలి

## డీసీపీ ఎంఏ బారి

హసన్‌పర్తి, డిసెంబర్ 9: చిన్న వయసు నుంచే లక్ష్యం దిశగా పయనించాలని డీసీపీ ఎంఏ బారి పిల్లలకు సూచించారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వో దయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా సామాజిక రచయిత్రి అనిశెట్టి రజిత ఆధ్వర్యంలో శనివారం హసన్‌పర్తి మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ముఖ్య అతిథిగా డీసీపీ హాజరై మాట్లా డుతూ ఆడపిల్లలు ధైర్య సాహసాలు కలిగి ఉండి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ లక్ష్మి, ప్రొఫెసర్ కొమర్రాజు రామలక్ష్మి, బాలల సంక్షేమ సమితి చైర్మన్ అనిల్ చందర్‌రావు, ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, ఎస్‌వో స్వప్న, హైమా వతి, హరిత పాల్గొన్నారు.

## సోనియా జన్మదిన వేడుకల్లో ఉద్యోగులు

ఖానాపురం, డిసెంబర్ 9: కొత్తూరు జీపీ ఆవ రణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం జరి గిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ ఉద్యోగులు, హోంగార్డు పాల్గొనడం వివాదంగా మారింది. ఇది పార్టీ, ప్రైవేట్ కార్యక్రమం కాగా, కొందరు ఉద్యోగులు ఉత్సాహం చూపి వేడుకల్లో పాల్గొన్నారు. ఉన్నతా ధికారులు స్పందించి సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ నేతలు కోరారు.


కొత్తూరులో సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉద్యోగులు

# ప్రభుత్వ లక్ష్యాలకనుగుణంగా సేవలందించాలి

- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య
- ఎంజీఎం దవాఖానలో ఆరోగ్యశ్రీ సేవలు, మహాలక్ష్మి పథకం ప్రారంభం

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 9: ప్రతి కుటుం బానికి కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందాలన్న ప్రభుత్వ లక్ష్యానికనుగుణంగా ప్రజలకు సేవలు అందించాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య వైద్యా ధికారులను కోరారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని శనివారం ఆమె ఎంజీఎం దవాఖానలో ప్రారం భించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకంలో రూ. ఐదు లక్షల నుంచి రూ. 10 లక్షలకు ప్రభుత్వం పెంచిందన్నారు. 2021– 22 వార్షిక సంవత్స రంలో ఎంజీఎం దవాఖానలో రూ. 4 కోట్ల వ్యయం మాత్రమే కేయించినట్లు తెలిపారు. 2023–24 వార్షిక సంవత్సరానికి ఇప్పటి వరకు రూ. 22 కోట్ల విలువ కలిగిన 128 రకాల వైద్య ఖర్చులను ఆరోగ్యశ్రీ సేవల రూపంలో పేద ప్రజ లకు అందించినట్లు వివరించారు. వచ్చే వార్షిక సంవత్సరంలో రూ. 50 కోట్ల వ్యయాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రజలకు ఉచిత సేవలు అందించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా 2,66,678 మంది రాజీవ్ ఆరో గ్యశ్రీ కార్డులను కలిగి ఉన్నా రని, వారికి ఐదు ప్రభుత్వ దవాఖానలతోపాటు 12 ప్రైవేట్ దవాఖానల్లో రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంజీఎం సూప రింటెండెంట్ డాక్టర్ చంద్రశే ఖర్, కేఎంసీ ఇన్‌చార్జి ప్రిన్సి పాల్ డాక్టర్ రాంకుమార్‌రెడ్డి, ఆర్డీవో వాసుచంద్ర, డీఈవో వాసంతి, ఎంజీఎం ఆర్ఎంవో డాక్టర్ మురళి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ అభిలాష్ పాల్గొన్నారు. కాగా, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం పథకాలన్ని ఎంజీఎం ఆవర ణలో కలెక్టర్ ప్రావీణ్య జెండా ఊపి ప్రారంభిం చారు. వరంగల్ బస్టాండ్ వరకు మహిళలు, విద్యార్థినులతో కలిసి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ భానుకిరణ్, డిపో మేనేజర్ వెంకటేశం, అసిస్టెంట్ మేనేజర్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.


ఆర్టీసీ బస్సులో టికెట్ చూపుతున్న కలెక్టర్ ప్రావీణ్య

## మహాలక్ష్మి, ఆరోగ్యశ్రీ పథకాలు ప్రారంభం

హనుమకొండ చౌరస్తా: ఆర్టీసీ బస్సుల్లో మహి ళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి మహా లక్ష్మి పథకంతోపాటు రూ. 10 లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ పథకాలను హనుమకొండలోని జీఎం హెచ్ ఆవరణలో హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రారంభించారు. అలాగే, హనుమ కొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి వద్ద ఆర్టీసీ బస్సు ముందు పచ్చ జెండా ఊపి మహాలక్ష్మి పథ కాన్ని ప్రారంభించి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీనివాస్, డీఆర్డీవో పీడీ శ్రీనివాస్‌కుమార్, ఆర్టీసీ అధికారులు, వైద్యాధికారులు, మహిళలు పాల్గొ న్నారు.

## 'లగ్జరీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం కల్పించాలి'

ఖానాపురం, డిసెంబర్ 9: మహిళలకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులతో పాటు లగ్జరీ, సూపర్ లగ్జరీ బస్సు ల్లోనూ ఉచిత ప్రయాణం కల్పించాలని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి దాసరి రమేశ్ శనివారం ఒక ప్రకటనలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు చెందిన పురుషులకు సైతం బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు.

## 'ఉన్నత శిఖరాలను అధిరోహించాలి'

నర్సంపేటరూరల్, డిసెంబర్ 9: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం లక్నేపల్లిలోని బిట్స్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనం తరం కళాశాల బ్రోచర్లను ఆవిష్కరించారు.

## యువతకు క్రీడా సామగ్రి పంపిణీ

రాయపర్తి, డిసెంబర్ 9: పెర్కవేడులో సర్పంచ్ చిన్నాల తారాశ్రీ రాజబాబు గ్రామం లోని యువజన సంఘాలు, క్రీడాకారులకు జీపీ నేతృత్వంలో శనివారం ఉచితంగా క్రికెట్ కిట్లు, క్రీడా దుస్తులు అందజేశారు. కార్యదర్శి అజ్మీరా వెంకటేష్‌నాయక్, బిల్‌కలెక్టర్ గారె ఉపేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.